**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

సమాచార విభాగము, కేంద్రీయ కార్యాలయము

ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబయి-400001

వెబ్ సైట్ : www.rbi.org.in

ఫోన్: 91 22 2266 0502:

ఇ-మైల్ : helpdoc@rbi.org.in

ఫ్యాక్స్: 91 22 22660358


---

**నవంబర్ 08. 2016**

**మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో ఇస్ సెట్ అక్షరం 'E' కలిగిన రూ. 500 బ్యాంకునోట్ల జారీ**

భారత రిజర్వ్ బ్యాంక్ త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో భాగంగా రూ. 500 మూల్యవర్గంలో రెండు సెంబర్ ప్యానెళ్లలో **'E'** అన్న ఇన్ సెట్ అక్షరం కలిగిన, నోటు వెనుకభాగంపై రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఉర్జిత్ ఆర్ పటేల్ సంతకం, నోటును ముద్రించిన సంవత్సరం '2016' మరియు స్వచ్ఛ భారత్ లోగో ముద్రించిన కొత్త డిజైన్‌లో ఉన్న బ్యాంకునోట్లను విడుదల చేస్తుంది.






ఈ కొత్త రూ.500 బ్యాంకు నోట్లు రంగు, పరిమాణం, థీమ్, భద్రతా లక్షణాలు మరియు డిజైన్ ఎలిమెంట్లు ఉండే చోటు పరంగా గతంలోని స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల (ఎస్‌బీఎన్) కన్నా విభిన్నమైనవి. ఈ నోట్ల ముఖ్య లక్షణాలు:

* ఈ నోట్ల సైజు 66 mm X 150 mm

* ఇవి రాతి బూడిద రంగులో ఉంటాయి.

* వెనుక భాగంలో భారతీయ జెండాతో కూడిన భారతీయ వారసత్వ కట్టడమైన ఎర్రకోట చిత్రం.

ఈ బ్యాంకు నోటుపై దృష్టిలోపం ఉన్నవారు వాటి విలువను గుర్తించేందుకు వీలుగా ఇంటాలియో ప్రింటింగ్‌లో ముద్రించిన మహాత్మా గాంధీ చిత్రం, అశోక స్థంభపు గుర్తు, బ్లీడ్ లైన్స్, కుడివైపున రూ.500తో కూడిన వృత్తము మరియు గుర్తింపు చిహ్నం ఉంటాయి.

**అల్పనా కిల్లావాలా**

**ప్రెస్ రిలీజ్ : 2016-2017/1146** **ప్రధాన సలహాదారు**